క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి



ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కలిసిన కడిమెట్ల ఆటోడ్రైవర్లు

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుట్టా రేణుక, బీవై రామయ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కడిమెట్ల గ్రామ ఆటో డ్రైవర్లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. పార్టీకోసం పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కడిమెట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణ రెడ్డి, తిమ్మప్పాచారి ఉన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

కోసిగి: మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు 30 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌ సీపీలో చేరారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే స్వగ్రామం రాంపురంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చిన్నభూంపల్లికి చెందిన చాకలి నరసన్న, శివుడు, ఉసేని, వెంకటేష్, ముత్తన్న, మడవలి స్వామి, చిన్న వెంకటేష్, చిన్న ఉసేని, శివన్న, బసన్నలతో పాటు మరో 20 కుటుంబాల సభ్యులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే పేదల ప్రజలందరూ బాగుపడతారని వారు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తామన్నారు. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉసేని పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు



మాట్లాడుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు

ఆదోని రూరల్: పేదల పక్షాన నిలిచే వైఎస్సార్‌ సీపీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు అన్నారు. ఆయన బుధవారం ఆదోని పట్టణంలోని ఎంఎం కాలనీలో స్థానిక కౌన్సిలర్ చిన్నాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ ఎమ్మార్పీఎస్ మద్దతు వైఎస్సార్‌సీపీకి ఉంటుందని ప్రకటించారు. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ దళితుల ఆత్మగౌరవాన్ని ఎన్‌డీఏ కూటమి వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగుతుందని చెప్పారు.

కుట్రల కూటమికి ఓటుతో బుద్ధిచెప్పాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా

ఎమ్మిగనూరుటౌన్: ముస్లింల సంక్షేమాన్ని దెబ్బతీసే బీజేపీతో జతకట్టిన టీడీపీకి ముస్లింలు ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. అన్ని విధాలుగా వెనుకబడ్డ ముస్లిం మైనారిటీలకు దివంగత నేత వైఎస్సార్ నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. దీంతో వేలాది కుటుంబాలు బాగుపడ్డాయని తెలిపారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ముస్లిం రిజర్వేషన్లను కొనసాగించారని గుర్తు చేశారు. ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ ప్రకటనలను సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా తామే మళ్లీ అధికారంలోకి వస్తామని రిజర్వేషన్లపై ఎలాంటి ఆందోళన పడవద్దని భరోసా ఇచ్చారన్నారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటిస్తున్నా ఆ పార్టీతో జతకట్టిన టీడీపీ ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం దుర్మార్గమన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి రిజర్వేషన్లను కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇలియాజ్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు వాహిద్, ఇషాక్, అల్లాబకాష్, అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించండి



సభకు హాజరైన చేనేత మహిళలు



అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మిగనూరును మరింత అభివృద్ధి చేసేందుకు వచ్చిన తనను మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించండి.. సేవకురాలిగా పని చేసి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకొంటానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక పేర్కొన్నారు. పట్టణంలో చేనేత కుటుంబాలు, బీసీ కులాలు అధికంగా ఉన్న సోమప్ప నగర్, సంజీవ నగర్, తేరుబజారు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన సభలకు వేలాది మంది మహిళలు తరలివచ్చి వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు పలికారు. ఆయా సభల్లో బుట్టా రేణుక మాట్లాడారు. టీడీపీ మేనిఫెస్టోలో చేనేతలకు ఉపయోగపడే ఒక్క హామీ కూడా లేదన్నారు. అలాంటి పార్టీ చేనేతలకు ఎలా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే జగనన్న అమలు చేసే సంక్షేమ పథకాలు, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను రద్దు చేసి ఆ పార్టీ వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా చేస్తారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి సీఎం వైఎస్ జగనన్న పేదలకు అండగా నిలిచారని వివరించారు. పలు పథకాల చివరి విడత నిధులు లబ్ధిదారులకు జమకాకుండా టీడీపీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రాజకీయ స్వార్థంతో టీడీపీ నాయకులు ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. తనను ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పట్టణంలోని వార్డుల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా సాహితి, బీఆర్ బసిరెడ్డి, రుద్రగౌడ్, మాచాని వెంకటేష్, డాక్టర్ కేఎస్ రఘు మాట్లాడారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు సిద్దాశ్రావణి, ఎం.చెన్నమ్మ, యు.పద్మ, నాగేశప్ప, శివప్రసాద్, వి.పద్మావతి, అంపమ్మ, నీలకంఠ, అమాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూటకపు హామీలిచ్చే బాబు మనకొద్దు

నెరవేర్చలేని హామీలు ఇచ్చే చంద్రబాబు మనకొద్దని హిందుపూరం ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అబద్ధాల కోరు అని, ప్రజలను మోసం చేయడంలో దిట్టన్నారు. నమ్మించి మోసం చేయడంలో ఆయనకు సాటిలేరన్నారు. వెన్నుపోటు రాజకీయాలు బాబుకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. జగనన్న అధికారంలోకి వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, సంక్షేమానికి కొదవ ఉండదని స్పష్టం చేశారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్రానికి మేలు చేసే ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పార్టీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంక్ కోసం వాడుకున్నారని దుయ్యబట్టారు. బడుగు, బలహీన వర్గాలకు జగనన్న అధిక ప్రాధాన్యత ఇచ్చారని, పార్టీ నామినేటెడ్ పదవులు కల్పించారని వివరించారు. జగనన్నను మరోసారి గెలిపిస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీపీ టీ.నసురుద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేష్‌నాయుడు, బందెనవాజ్, మన్సూర్, భాస్కర్ రెడ్డి, మురళీనాయుడు, రవి కుమార్‌నాయుడు, దొరబాబు, అల్లబా, గోవింద్, కృష్ణమనాయుడు, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

అల్లీపీర స్వామి దర్గాలో పూజలు

ఎమ్మిగనూరురూరల్: మండలంలో గుడేకల్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన అల్లీపీరస్వామి దర్గాను బుధవారం మధ్యాహ్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఏపీ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్ దర్శించుకున్నారు. వీరిని దర్గా పీఠాధిపతి ఘాజీ హుసేన్‌పీరా సాదరంగా ఆహ్వానించారు. దర్గాలోని స్వాముల సమాధులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

బాధిత రైతులకు పరామర్శ

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని టీఎస్ కూళ్లూరులో సోమవారం అర్ధరాత్రి విద్యుదాఘాతంలో గడ్డివాములు దగ్ధం అయ్యాయి. బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి బాధిత రైతులు చంద్ర, రఘు, మాల కృష్ణమూర్తి, మాల లోకేష్‌ను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి ఆదుకునేలా చూస్తానని హామీఇచ్చారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

గోనెగండ్ల: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నెరవేర్చిన హామీలు, చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం గోనెగండ్ల, ఎస్.లింగందిన్నెలో రోడ్‌షో నిర్వహించారు. హిందుపూరం ఎంపీ గోరంట్ల మాధవ్, పార్టీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలు సంతోషంగా ఉంటే చంద్రబాబు జీర్ణించుకోలేరని, ఆయన కుట్రలతో పింఛన్లు అందక దాదాపు 70 మంది వృద్ధులు మృత్యువాత పడ్డారన్నారు. పలు సంక్షేమ పథకాల నిధులు లబ్ధిదారులకు అందకుండా నిలిచిపోయాయన్నారు. మోసకారి బాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారని చెప్పారు. ఇప్పుడిచ్చిన హామీలన్నీ వంద శాతం అమలవుతాయని స్పష్టం చేశారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ప్రజలకు అభివాదం చేస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, బుట్టా ప్రతుల్

గోనెగండ్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి ముంగిట్లోకి రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కన్నూరు గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో వారు పాల్గొన్నారు. అలాగే అయ్యకొండ గ్రామంలో బుట్టా ప్రతుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జరిగిన మేలు కొనసాగాలంటే జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలని చెప్పారు. చంద్రబాబు అధికారం కోసం అమలు చేయలేనీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎవరూ నమ్మవద్దన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయలేదని ప్రజలకు గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. అలాగే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు అలువాల ప్రమోద్‌కుమార్ రెడ్డి, గంజిహళ్లి తిరుమల రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, వెంకటేష్, తోలు రాముడు, మద్దయ్య, మహేష్ రెడ్డి, మాణిక్యరెడ్డి, లక్ష్మన్న, దస్తగిరి, హరికృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



కే.పేట ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముగతిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందవరం: మండల కేంద్రంతో పాటు హాలహర్వి, మిట్టసోమపురం, సోమలగూడూరు, కనకవీడు, ముగతి, కే.పేట, ధర్మపురం, జగ్గాపురం తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు, సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, ప్రకాష్ రెడ్డి, తాయన్న, కోతి ఈరన్న, రామకోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోసిగి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని సూచిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జాలవాడిలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ తదితరులు

కోసిగి: మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డిని నాలుగోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించకుందామని కోసిగి మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు నాడుగేని నాగరాజు పిలుపునిచ్చారు. కోసిగిలోని నాడుగేని వీధి, తేరుబజారు, మెయిన్ రోడ్డులోని ఇళ్లు, వ్యాపార దుకాణాలకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అలాగే అగసనూరు, గొడుగల్లు, వందగల్లు, డి.బెళగల్, పెద్దభూంపల్లి తదితర గ్రామాల్లో నమూనా ఈవీఎం ద్వారా ఫ్యాను గుర్తు ఓటు వేయాలని చూపుతూ ప్రచారం చేశారు. నాయకులు వీరేష్, సుల్తాన్, వడ్డే ఉలిగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకడబూరు: ప్రజలకు అందుబాటులో ఉండి పిలిచిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించే నాయకుడినే ఎన్నుకుందామని జాలవాడి గ్రామ ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, ముచ్చగిరి గ్రామ సర్పంచ్ హనుమంతు పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ముచ్చగిరిలో సర్పంచ్ హనుమంతు ఆధ్వర్యంలో బ్యాలెట్ నమూనాను ప్రజలకు చూపించి ఓటు వేసే విధానాన్ని వివరించారు. నాయకులు ఆంజనేయులు, ఉసేని, శివ, బసన్న, ఈరన్న, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.



తిరుమలనగర్‌లో ప్రచారం చేస్తున్న గౌతమిరెడ్డి

ఆదోని రూరల్: ఆదోని ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన కుటుంబసభ్యులు బుధవారం మేజర్ పంచాయతీ మండిగిరిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ముందుగా మాజీ సర్పంచ్ శేషిరెడ్డి ఆధ్వర్యంలో జీమ్ లైన్ నుంచి పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరారు. పంచాయతీ పరిధిలోని తిరుమలనగర్, బాబాగార్డెన్, తిరుమలనగర్ కొట్టాల, శాంతిమల్లప్పకొండ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కుమార్తె గౌతమిరెడ్డి, సాయంత్రం రాజీవ్‌గాంధీనగర్, దొమ్మరగేరి, రాచోటిసుబ్బయ్య కాలనీల్లో ఎమ్మెల్యే కోడలు హిరణ్మయిరెడ్డి, భరత్‌నగర్, శాంతి ఎస్టేట్, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మేనల్లుడు నితీశ్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విన్నవించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శేషిరెడ్డి, కల్లుపోతుల సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కౌతాళంలో ఓట్లు అభ్యర్థిస్తున్న యువ నాయకులు



బదినేహాల్‌లో ఇంటింటి ప్రచారం

కౌతాళం: మండల కేంద్రంతో పాటు ఏరిగేరి, బదినేహాల్, ఉరుకుంద, కుంబళనూరు క్యాంపు, వల్లూరు, హాల్వి, చూడి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం జోరందుకుంది. ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్, కౌతాళం యువ నాయకుడు దాట్ల సుబ్బారాజు, ఏరిగేరి సర్పంచ్ గోవిందు, బదినేహాల్ ఉప సర్పంచ్ ప్రసన్నగౌడ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను గుర్తించి మంచి చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కోసిగి: మండల కేంద్రంలో పోతుల ఈరెడ్డి అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు కోసిగి సెబ్ సీఐ మహబూబ్ బాషా, ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కోసిగిలో అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. దాడుల్లో ఈరెడ్డి వద్ద 6 బాక్సుల్లోని 576 ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

ఎమ్మిగనూరురూరల్: స్థానిక కోసిగి రోడ్డులో వాహనాల తనిఖీ చేస్తుండగా బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుబడినట్లు సెబ్ సీఐ భార్గవరెడ్డి చెప్పారు. నిందితుడు మంత్రాలయం మండలం చెట్నిహళ్లికి చెందిన బోయ మల్లేష్‌ను అరెస్ట్ చేసి 288 ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయించినా, తరలిస్తున్నట్లు తెలిసినా 9440902579 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

ముస్లింలను మోసం చేసిన చంద్రబాబు





కౌడల్‌పేటలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు, పార్టీలో చేరిన పెద్దతుంబళం యువకులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే

ఆదోని టౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు ముస్లింలను అన్ని రకాలుగా మోసగించారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకొని ముస్లింల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే బుధవారం పట్టణంలోని కౌడల్‌పేట, చిన్న కూరగాయల మార్కెట్, మార్కండేయస్వామి సర్కిల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు క్రిష్ణమోహన్, ఇబ్రహీం, ఉస్మాన్, రహిమాన్ ఆధ్వర్యంలో రెండు చోట్ల బహిరంగ సభల్లో ప్రసగించారు. చంద్రబాబు తన ఉనికిని కాపాడుకునేందుకు ఎంతకైనా తెగిస్తారని చెప్పారు. గతంలో 600 హామీలిచ్చి గద్దెనెక్కి ఒక్కటి కూడా నెరవేర్చలేదని గుర్తుచేశారు. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ప్రతి పేదోడి కష్టం తనదిగా భావించిన వైఎస్ జగనన్న రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే నవరత్నాల పథకాలను అమలు చేశారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఎంతో తీర్చిదిద్దారని, మున్ముందు మరింతగా ముందుకు తీసుకెళ్తారన్నారు. ఎన్‌డీఏ కూటమిలో మూడు జెండాలు ఉన్నాయని, అయితే బీజేపీ హైకమాండ్ నాయకుల ఫోటోలే లేవన్నారు. కూటమిని ఏ పేరుతో పిలవాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కూటమి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని సూచించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ తామ ప్రభుత్వం పరిష్కరించామన్నారు. బీజేపీకి ముస్లింలంటే పడదని షాదీఖానా, మసీదులు, దర్గాలను కూల్చి వేస్తామంటూ ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆదోనిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. ఆయా వార్డుల వైఎస్సార్‌సీపీ శ్రేణులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆదోని టౌన్: ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామ యూత్ (ఎస్సీ) బుధవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. యువకులు భాస్కర్, ఈశ్వర్, కిషోర్, బాలాజీతో పాటు మరో 30 మంది టీడీపీ, జనసేన పార్టీలకు గుడ్ బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే పరిష్కరిస్తారన్న నమ్మకంతోనే నేరుగా ఆయన్ను కలిసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌కు విశేష స్పందన



ఓటు వేసేందుకు ట్రై సైకిల్‌పై వచ్చిన దివ్యాంగ ఉద్యోగిని ర్యాంపు ఎక్కిస్తున్న సిబ్బంది

ఆదోని రూరల్: ఆదోని–146 నియోజకవర్గానికి సంబంధించి స్థానిక నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని బుధవారం ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పరిశీలించారు. పోలింగ్ సరళిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటు వినియోగించుకునే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 360 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 330 మంది ఉండగా, ఇతర జిల్లాల నియోజకవర్గాలకు సంబంధించి 30 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈయన వెంట పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ సి.ఆర్.శేషయ్య, తహసీల్దార్ హసీనాసుల్తానా, డిప్యూటీ తహసీల్దార్లు రుద్రగౌడ్, రామేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు విశేష స్పందన

ఉద్యోగులు, వికలాంగ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. క్యూలైన్‌లో వేచి ఉండి ఓటుహక్కు వినియోగించుకున్నారు.



పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ

ఎమ్మిగనూరులో 580 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు దాఖలు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో మూడోరోజైన బుధవారం ఫెసిలిటేషన్ సెంటర్‌లో 580 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇందులో ఇతర జిల్లాల వారు కూడా ఉన్నారని రిటర్నింగ్ అధికారి చిరంజీవి తెలిపారు. అలాగే హోమ్ ఓటింగ్ ద్వారా 10 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు.

చేనేతల ఆత్మగౌరవ గర్జన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న శాప్ నెట్‌వర్క్ చైర్మన్, చేనేత సంఘ పెద్దలు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో బుధవారం చేనేతల ఆత్మగౌరవ గర్జన ర్యాలీని నిర్వహించారు. స్థానిక నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఆమె కోడలు సాహితి తదితరులు ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్ర శాప్ నెట్‌వర్క్ చైర్మన్ మాచాని వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో 'చేనేతలు మేల్కొనండి, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం, చేనేత ఆడబిడ్డ బుట్టా రేణుకను ఆదరించి గెలిపించుకుందాం' అంటూ నినాదాలు చేస్తూ వార్డుల్లో ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, నాయకులు మాచాని నాగరాజు, కుర్ని బాంధవి ఎడిటర్ వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, బీఎస్ నాగరాజు, చేనేత సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నందవరం: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ముగతి లక్ష్మీదేవమ్మ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లెల్లో నీటి సమస్యల నివారణకు చేతి బోర్లు, బోర్ల పైపులైన్ మరమ్మతులు వంటి పనులు చేపట్టాలన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం ఆయా శాఖ అధికారులు వారి ప్రగతి నివేదికలు సభ ముందు వివరించారు. పరిపాలనాధికారి కృష్ణమూర్తి, అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.